RNI No.: TELTEL/2023/90269

# తెలంగాణ షాన్

ప్రతి పదం ప్రజల పక్షం

తెలుగు దిన పత్రిక

# TELANGANA SHAAN

Telugu Daily

విలేకరులు కావలెను

తెలంగాణ షాన్

తెలుగు దినపత్రిక

నందు రెండు తెలుగు రాష్ట్రాలలో

జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు

నియోజకవర్గ ఇన్చార్జ్‌లు

మండలాల వారిగా విలేకరులు కావలెను

ఆసక్తి గల యువతీ యువకులు

సంప్రదించవలసిన మొబైల్ నెంబర్: 99637 08331

Malkajgiri | Volume: 3 Issue: 350 | Sunday, May 17, 2026 | Editor: RAMANCHARLA SRIKANTH | Pages: 4 | Rs. 4/-

మల్కాజిగిరి | సంపుటి : 3 సంచిక : 350 | ఆదివారం, మే 17, 2026 | ఎడిటర్: రామన్‌చర్ల శ్రీకాంత్ | పేజీలు : 4 | వెల : రూ.4 /-

## అన్నాడీఎంకేలో ముదిరిన వర్గపోరు..

చెన్నై,మే 16:అన్నాడీఎంకే పార్టీలో వర్గపోరు ముదిరిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి(ఈపీఎస్), సీనియర్ నాయకుడు సీవీ షణ్ముగం వర్గాల మధ్య తీవ్ర పోరు నెలకొంది. శనివారం రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. విల్లుపురం, కడలూరు లోని పార్టీ కార్యాయాల వెలపల ఘర్షణ జరిగింది. దీంతో పోలీసులు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విల్లుపురంలో, కొత్తగా నియమితులైన జిల్లా కార్యదర్శి పశుపతి ఏఐఏడీఎంకే పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. సీవీ షణ్ముగం వర్గానికి చెందిన కార్యకర్తలు, నేతలు ఆయన ప్రవేశాన్ని వ్యతిరేకించడంతో గొడవ ప్రారంభమైంది. రెండు వర్గాల మధ్య తోపులాట నెలకొంది. పశుపతి వర్గానికి చెందిన వారు పోలీసుల రక్షణ కోరుతూ, పార్టీ ఆఫీస్ తాళాలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

గొడవ పెద్దది కావడంతో రెండు వర్గాలను పోలీసులు లోపలకి అనుమతించలేదు. ఇక కడలూరులో కూడా అన్నాడీఎంకే కార్యాలయం వద్ద ఇలాంటి ఘర్షణ జరిగింది. షణ్ముగం వర్గం ఆఫీసుకు తాళాలు వేసింది. దీనికి ప్రతిస్పందనగా ఈపీఎస్ వర్గం తాళాలను పగలగొట్టి



ప్రవేశించే ప్రయత్నం చేశారు. కరూర్‌తో సహా మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఘర్షణలే చోటుచేసుకున్నాయి. అన్నాడీఎంకేలో షణ్ముగం, వేలుమణి వర్గానికి చెందిన 27 మంది ఎమ్మెల్యేలు విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో పార్టీలో సంక్షోభం ఏర్పడింది. రెండు వర్గాల కారణంగా అన్నాడీఎంకే చీలిపోయింది.

## పాక్ తీరు మారకుంటే.. చరిత్రలో కలిసిపోతుంది: భారత ఆర్మీ చీఫ్

న్యూఢిల్లీ,మే 16:ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ భారత్‌పై దాడులు కొనసాగిస్తే ప్రపంచపటంలో పాకిస్థాన్ అస్తిత్వమే ప్రమాదంలో పడుతుందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది హెచ్చరించారు. భౌగోళికంగా ఉండాలా లేక చరిత్రలో కలిసిపోవాలా అనేది పాకిస్థాన్ తేల్చుకోవాలని వార్నింగ్ ఇచ్చారు. భారత్‌పై దాడులు చేసే ఉగ్రవాద సంస్థలకు మద్దతు ఇవ్వడం ఆపాలని ఆయన పాక్‌ను హెచ్చరించారు దేశ భద్రత విషయంలో భారత్ ఎలాంటి రాజీకీ వెళ్లదని, అవసరమైతే కఠిన చర్యలు తీసుకునేందుకు భారత సైన్యం సిద్ధంగా ఉందని ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. ఉగ్రవాదులను, వారి మద్దతుదారులను భారత్ ఒకే విధంగా పరిగణిస్తుందని, అందరిపై కఠిన చర్యలు తీసుకుంటుందని పునరుద్ఘాటించారు. అలాగే గతేడాది పహల్గాం దాడికి ప్రతిస్పందనగా నిర్వహించిన 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ద్వివేది మాట్లాడారు 'పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాల ఉనికిని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ప్రపంచానికి తెలియజేశాం. ఉగ్ర స్థావరాలకు



సంబంధించిన ఆధారాలు అందజేశాం . పాకిస్థాన్ ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలి. ఆపరేషన్ సిందూర్ రెండో వెర్షన్ మరింత తీవ్ర స్థాయిలో ఉంటుంది. భారత ప్రభుత్వం ఎప్పుడూ దేశ పౌరుల రక్షణ, శ్రేయస్సు విషయంలో రాజీ పడదు. తన మార్గంలో ఎవరైనా అడ్డంకులు సృష్టిస్తే దీటుగా స్పందిస్తుంది' అని ద్వివేది తేల్చి చెప్పారు.

## తమిళనాడు మంత్రులకు శాఖలు కేటాయింపు.. సీఎం విజయ్ వద్ద హోం శాఖ



చెన్నై: తమిళగ వెట్రి కళగం అధినేత జోసెఫ్ విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో విజయ్‌తో పాటు మరో తొమ్మిది మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఎన్.ఆనంద్, ఆదవ్ అర్జున, అరుణ్ రాజ్, సెంగొట్టయ్యన్, బి.వెంకటరమణన్, నిర్మల్ కుమార్, రాజ్ మోహన్, డాక్టర్ టి.కె.ప్రభు, ఎస్.కీర్తనలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు. ముఖ్యమంత్రి విజయ్ సిఫార్సు మేరకు మంత్రులకు శాఖలను కేటాయిస్తూ లోక్ భవన్ శనివారం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ముఖ్యమంత్రి విజయ్ తన వద్ద హోం, పోలీస్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, మహిళా సంక్షేమం, యువజన సంక్షేమం, మున్సిప ల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ వాటర్ సప్లై శాఖలను ఉంచుకున్నారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పేదరిక నిర్మూలన, నీటిపారుదల ప్రాజెక్టుల శాఖలను ఎన్.ఆనంద్‌కు అప్పగించారు. పబ్లిక్ వర్క్స్, హైవేస్, మైనర్ పోర్ట్స్, క్రీడల అభివృద్ధి శాఖలను ఆదవ్ అర్జునకు కేటాయించారు. ఆరోగ్యం, మెడికల్ ఎడ్యుకేషన్, ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖలను డాక్టర్ కె.జి.అరుణ్ రాజ్‌కు అప్పగించారు. ఫైనాన్స్, పెన్షన్స్ శాఖల బాధ్యతలను కె.ఎ.సెంగొట్టయ్యన్‌కు అప్పగించగా.. ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్, కన్స్యూమర్ ప్రొటెక్షన్, ప్రైస్ కంట్రోల్ శాఖలను పి.వెంకటరమణన్‌కు కేటాయించారు. విద్యుత్, న్యాయ, జైళ్లు, అవినీతి నిరోధక శాఖలను ఆర్.నిర్మల్ కుమార్‌కి కేటాయించారు.

## బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయండి

**- ప్రధాని మోదీకి తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత లేఖ**

**-నిష్పక్షపాత విచారణ కోసం బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి**

హైదరాబాద్,మే 16:కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను మంత్రివర్గం నుంచి తక్షణమే తొలగించాలని తెలంగాణ రక్షణ సేనఅధ్యక్షురాలు కె.కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆమె ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడమే కవిత డిమాండ్‌కు ప్రధాన కారణం."కేంద్ర మంత్రివర్గ కూర్పుకు సంబంధించిన చట్టపరమైన నైతికత,ప్రజా విశ్వాసం వంటి కీలక అంశాలను మీ దృష్టికి తీసుకువచ్చేందుకే ఈ లేఖ రాస్తున్నాను" అని కవిత ప్రధానిని ఉద్దేశించిపేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేసే యంత్రాంగాలపై అధికా రం కలిగిన హోం శాఖ వంటి అత్యంత కీలకమైన శాఖలో బండి సంజయ్ కొనసాగడం వల్ల కేసు దర్యాప్తు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. మైనర్‌పై లైంగిక దాడి ఆరోపణలకు సంబంధించిన ఈకేసులో దర్యాప్తు, తదుపరి విచారణ పూర్తి స్వాతంత్ర్యంతో, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని కవిత తన లేఖలో నొక్కిచెప్పారు. న్యాయ వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని కాపాడాలంటే, ఈ కేసుపై ఎలాంటి రాజకీయ ప్రభావం ఉండకూడదని ఆమె అభిప్రాయపడ్డారు. "అందువల్ల ఈ కేసులో విచారణ పూర్తయ్యే వరకు బండి సంజయ్‌ను కేంద్ర



హోంశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను" అని కవిత కోరారు. ఈ చర్య ద్వారా మైనర్ల భద్రతకు, న్యాయానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్న బలమైన సందేశం ప్రజల్లోకి వెళుతుందని ఆమె పేర్కొన్నారు. 17 ఏళ్ల బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 8న బండి సంజయ్ కుమారుడు భగీరథ్‌పై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## పార్టీ వద్దనుకుంటే నిరభ్యంతరంగా వెళ్లిపోవచ్చు: మమతా



కోల్‌కతా:పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమినిచవిచూడటంతో పార్టీనికొత్తగా నిర్మించాలని ఆపార్టీ అధినేత్రి మమతాబెనర్జీనిర్ణయించుకున్నారు. పార్టీలో ఉండాలనుకునేవాళ్లు ఉండవచ్చుని, వద్దనుకునే వాళ్లు నిరభ్యంతరంగా వెళ్లిపోవచ్చని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్ నివాసంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ సైతం హాజరయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమి చవిచూసినా తిరిగి పుంజుకుంటుందని మమతా బెనర్జీ ఈ సమావేశంలో ఆశాభావం వ్యక్తం చేసారు. 'పార్టీని వీడి వెళ్లాలనుకునే వారు వెళ్లొచ్చు. నేను పార్టీని కొత్తగా నిర్మిస్తాను. పార్టీతోనే ఉండాలనుకునే వారు దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించండి. రంగులు వేసి తిరిగి ప్రారంభించండి. నేను కూడా పార్టీ కార్యాలయాలకు రంగులు వేస్తాను. తృణమూల్ కాంగ్రెస్ ఎన్నటికీ తలవంచేది లేదు. ప్రజాతీర్పును దొంగిలించారు' అని మమతా బెనర్జీ ఈ సమావేశంలో పేర్కొన్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ స్థాయి నుంచి విపక్ష పార్టీ స్థాయికి టీఎంసీ పడిపోయింది. 294 అసెంబ్లీ స్థానాల్లో కేవలం 80 స్థానాలను టీఎంసీ గెలుచుకుంది. మమతా బెనర్జీ సైతం తనకు కంచుకోట అయిన భవానీపూర్ నుంచి ఓటమిని చవిచూశారు. ఈ క్రమంలో పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తాయని, పలువురు నాయకులు ఫిరాయింపులకు పాల్పడే అవకాశం ఉందని ఊహాగానాలు వెలువడుతున్నాయి. మే 5న ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోనూ మమతా బెనర్జీ కొందరు నాయకులు ఫిరాయింపులకు పాల్పడే అవకాశాలున్న విషయం తనకు తెలుసునని అన్నారు. 'వాళ్లకున్న అనివార్యతలు వారికి ఉండచ్చు. దాని గురించి నేను మాట్లాడను. ఎవరైతే వెళ్లిపోవాలనుకుంటారో వాళ్లు వెళ్లిపోవచ్చు. ఎవర్నీ బలవంతంగా ఒప్పించి వెనక్కి తీసుకురాలేము' అని అన్నారు.

## 182 కోట్ల ఖరీదైన జిహాదీ డ్రగ్ స్వాధీనం

**– కేంద్ర మంత్రి అమిత్ షా**




న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. దేశంలో తొలిసారి జిహాదీ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అంతర్జాతీయ నార్కోటిక్స్ ట్రాఫిక్కింగ్ బృందంపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. కాప్టగాన్ అనే ఆ డ్రగ్ విలువ మార్కెట్లో సుమారు 182 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ పట్టివేతకు ఆపరేషన్ రేజ్‌పిల్ అనే కోడ్ నేమ్ పెట్టారు. డ్రగ్ ట్రాఫిక్కింగ్‌కు పాల్పడిన విదేశీ వ్యక్తిని అరెస్టు చేశారు. ఆ కన్‌సైన్మెంట్ ను పశ్చిమాసియా దేశాలకు తరలిస్తున్నారు. ఇండియాను ట్రాన్సిట్ మార్గంలో వాడేందుకు ప్రయత్ని ంచారు. అమిత్ షా తన ఎక్స్ అకౌంట్‌లో ఈ విషయాన్ని చెప్పారు. డ్రగ్ ఫ్రీ ఇండియా కావలన్న లక్ష్యంతో మోదీ సర్కారు పనిచేస్తోందని, దానిలో భాగంగానే అరెస్టులు జరిగినట్లు వెల్లడించారు.

ఆపరేషన్ రేజ్‌పిల్ ద్వారా జిహాదీ డ్రగ్‌ను పట్టుకోవడం గర్వంగా ఉందని అన్నారు. ఇండియాలోకి ఎంటరయ్యే ప్రతి గ్రాము డ్రగ్‌ను విడిచిపెట్టేది లేదన్నారు. క్యాప్టగాన్ అనేది అంఫిటమైన్ తరహా ఉత్ప్రేరకం. ఇది నిషేధిత డ్రగ్. పశ్చిమాసియాలోని మిలిటెంట్ గ్రూపులు, వ్యవస్థీకృత నేరగాళ్లు దీన్ని వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. కన్‌సైన్మెంట్ వెనుక ఉన్న భారీ నెట్వర్క్‌ను చేధించనున్నట్లు చెప్పారు. అంతర్జాతీయంగా డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై కూడా ఉక్కుపాదం మోపనున్నట్లు చెప్పారు.

## మరోసారి పెట్రోల్ ధర పెంపు..?

న్యూఢిల్లీ,మే 16: దేశంలో మరోసారి పెట్రోల్,డీజిల్ ధరలు పెంచకతప్పదా? అంటే అవుననే అంటున్నారు ఆర్థికవేత్తలు. ఆయిల్ మార్కెటింగ్ సంస్థల నష్టాలను తగ్గించేందుకు ధరలను మరో రూ.10ల మేర పెంచాల్సి రావొచ్చని అంటున్నారు. ఈ మేరకు ఆర్థిక సేవల సంస్థ ఎమ్‌కే గ్లోబల్ ఒక నివేదికను విడుదల చేసింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరుగుతున్నాయి. ఫలితంగా దేశీయంగా కూడా ధరలు పెంచకపోతే ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలు మరింత పెరుగు తాయని ఎమ్‌కే గ్లోబల్ సంస్థ పేర్కొంది.

ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను సగటున రూ.3 మేర పెంచింది. అంతకుముందే ప్రభుత్వం ఇంధనాలపై ఎక్సైజ్ డ్యూటీలో లీటరుకు రూ.10ల మేర కోత పెట్టింది. ఆయిల్ మార్కెటింగ్ కంపెనీల నష్టాలను సగానికైనా తగ్గించుకునేం దుకు వచ్చే రెండు మూడు వారాల్లో ధరలను లీటరుకు రూ.10 చొప్పున పెంచే అవకాశం ఉందని అంచనా




వేసింది. ఒక్కసారిగా లేక విడతల వారీగా ఇంధన ధరలు రాబోయే రోజుల్లో పెరగవచ్చని తన నివేదికలో అంచనా వేసింది.

## నెదర్లాండ్స్‌లో ప్రధాని మోదీకి ఘన స్వాగతం..

న్యూఢిల్లీ,మే 16:ప్రధాని నరేంద్ర మోదీ తన నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా శనివారం హేగ్ నగరానికి చేరుకున్నారు. అక్కడ జరగనున్న ఒక కమ్యూనిటీ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్న నేపథ్యంలో ప్రవాస భారతీయులు ఆయనకు అపూర్వ రీతిలో ఘన స్వాగతం పలికారు. ప్రధాని మోదీ రాక పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానిని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రవాస భారతీయులు ఆనందోత్సాహాలతో నిండిపోయారు. ఈ సందర్భంగా పలువురు ప్రవాసులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. "మా దేశానికి విచ్చేసిన ప్రధాని మోదీకి స్వాగతం పలకడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. ఆయన రాక మా అందరికీ గర్వకారణం" అని ఒకరు వ్యాఖ్యానించారు. "ఈ ఉదయం హేగ్‌లో ప్రధాని మోదీని చూసే అవకాశం రావడం నా అదృష్టం" అని మరో ప్రవాస భారతీయుడు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామాయణ వరల్డ్ సంస్థ ప్రతినిధులు కూడా ప్రధానిని కలిసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తమకు అవకాశం కల్పించినందుకు భారత రాయబార కార్యాలయానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు, ప్రవాస భారతీయులు చూపిన ఆదరణపై



ప్రధాని మోదీ కూడా స్పందించారు. నెదర్లాండ్స్‌లో తనకు లభించిన స్వాగతం అద్భుతంగా ఉందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. కథక్, ఒడిస్సీ, భరతనాట్యం, కూచిపూడి, మోహినియాట్టం వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు గర్బా ప్రదర్శనతో తనకు స్వాగతం పలకడం విశేషమని ఆయన తన పోస్టులో వివరించారు. ఆకార్యక్రమానికి సంబంధించిన కొన్ని ఫోటోలను కూడా పంచుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు.

# కాప్రా చెరువుకు మహర్దశ - 35 కోట్లు నిధుల మంజూరు

## -ప్రభుత్వం మాది.. అభివృద్ధి మా బాధ్యత



కాప్రా మే 16

మాటలు చెప్పేది వాళ్లు. పని చేసి చూపించేది మేము కాప్రా చెరువుకు రూ. 35 కోట్లు ఇచ్చింది ఎవరు? సీఎం రేవంత్ అన్న అభివృద్ధి అంటే కాంగ్రెస్.. కాంగ్రెస్ అంటే అభివృద్ధి.తప్పుడు ప్రచారం చేసే తోక పార్టీలు ఎన్ని వచ్చినా.. ప్రజల గుండెల్లో రేవంత్ అన్నే నిధులు ఇవ్వడం మా స్టైల్.. నిలబెట్టుకోవడం మా డైల్ కాప్రా చెరువు అభివృద్ధికి రూ. 35 కోట్లు - ఇది రేవంత్ మార్క్ పాలన.మాయ మాటలు చెప్పి మభ్యపెట్టేవాళ్లు ఒకవైపు.. మంచి పనులు చేసి మనసు గెలిచే రేవంత్ అన్న ఒకవైపు.క్రెడిట్ కొట్టేయాలని చూస్తే కుదరదు బాబు.. కాప్రా చెరువుకు 35 కోట్లు ఇచ్చింది రేవంత్ అన్న ప్రచారం కాదు.. ప్రగతి కావాలి మాటలు కాదు.. మంచి పనులు కావాలి అది ఒక్క కాంగ్రెస్‌తోనే సాధ్యం ప్రజా ప్రభుత్వం - ప్రజల అభివృద్ధే లక్ష్యంకాప్రా చెరువుకు మహర్దశ - రూ. 35 కోట్ల నిధులు మంజూరు సీఎం శ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేవి మాటలు కాదు, చేసి చూపే పనులు అని మరోసారి నిరూపించింది. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా చెరువు అభివృద్ధికి రూ. 35 కోట్లు మంజూరు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.ఈ నిధుల మంజూరు వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దార్శనికత మరియు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నిరంతర కృషి ఉ ంది.ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని శనివారం కాప్రా చెరువు వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. వాకర్స్ కు శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్స్ పంపిణీ చేశారు.తప్పుడు ప్రచారాలు చేసేవాళ్లు ఎన్ని కుట్రలు పన్నినా, ప్రజలు అభివృద్ధిని చూస్తున్నారు. ప్రజల నమ్మకం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి తోనే ఉంటుంది.ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు ఏ సమస్య ఉన్నా, ఏ అభివృద్ధి పని కావాలన్నా ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ని, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులను నిరభ్యంతరంగా కలవవచ్చు. మీ సమస్య మా బాధ్యత. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు స్వర్ణరాజ్ శివమణి ,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్,పావని రెడ్డి ,అంజి రెడ్డి ,రాజేందర్ ,సీతారాం రెడ్డి,కాప్రా,సాయి రావు నగర్ ,మల్లాపూర్,చెర్లపల్లి,మీర్పేట్ ఎదీ కాలనీ డివిజన్ అధ్యక్షులు కష్టెట్టి ప్రసాద్, కోబరినోరి నాగ శేషు,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,పోలేపాక అంజయ్య,కపుర సాయి గౌడ్,కాసుల పోచయ్య గౌడ్,నెమలి అనిల్,యాదగిరి గౌడ్,పూర్ణ యాదవ్, రాకేష్ యాదవ్, టిల్లు యాదవ్,అజీజ్, అల్లూరయ్యా, ధాండు మారులి, శ్రీనివాస్ ముదిరాజ్, సురేష్, తానారి శ్రీహరి, సత్యన్నారాయణ, బాబు రావు, పెద్ది శ్రీను,పెద్ది నాగరాజు,మల్లా రెడ్డి, శ్రీహరి,మల్లికార్జున్, నల్లగొండ సమ్మయ్య, సురేష్ గౌడ్, రమేష్, నరేందర్, మహేష్, శ్రీనివాస్, జోష్, జెమిని, అనిల్ప్రకాష్ రెడ్డి,గోపాల్ యాదవ్, జమీలా బేగం,దంతూరి రాజు గౌడ్,రాజేష్,బాలరాజ్ గౌడ్,పర్వతాలు,మని,జానీ భాయ్,అన్వర్,టిల్లు,నిక్కీ గౌడ్వి,విజయ్ రెడ్డి,శైలజ ,టిల్లు ముదిరాజ్,శ్యామ్, చరణ్, రాకేష్,నవీన్ , శివ,మనోజ్,కాప్రా సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన అందరి బాధ్యత





కాప్రా మే 16

నగరంలో చెత్తాచెదారాన్ని ఎక్కడపడితే అక్కడ పడవేసి నగరాన్ని అశుభ్రం చేసే విధానానికి స్వస్తి చెప్పడానికి నగరాన్ని శుభ్రంగా ఉంచడానికి కొన్ని సూత్రాలు మరియు నిబంధనలు పాటించాలని తెలిపిన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు,కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్ 2025 ఇంప్లిమెంటేషన్ లో భాగంగా కాప్రా సర్కిల్ కార్యాలయంలో సానిటరీ జవాన్లకు మరియు రామ్ కి సర్కిల్ ఇంచార్జ్ మరియు సూపర్వైజర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సానిటరీ సిబ్బందికి తెలియజేసిన విషయాలు ఇప్పటినుండి ప్రతి ఇంటి నుండి మరియు వ్యాపార స్థలాల నుండి యజమానులు చెత్తను 4 భాగాలుగా వేరు చేయవలెను1(తడి చెత్త)2 (పొడి చెత్త3) సానిటరీ వ్యర్థాలు, అనగా పిల్లలు మరియు వృద్ధులకు మరియు మహిళలు వాడి పడేసే సానిటరీ ప్యాడ్లు 4) హజార్డస్ వేస్ట్ అనగా పగిలిన అద్దాలు వాడి పడేసిన సిరంజులు సూదులు మొదలగునవి ఈ విషయమై రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారికి మరియు మహిళా గ్రూపు సభ్యులకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించుట, చెత్తను వేరు చేసిన స్థలం నుండి స్వచ్ఛ ఆటో వారు కూడా అదేవిధంగా చెత్తను విడిగా తీసుకెళ్లి ఏర్పాట్లు చేయడం, అక్కడినుండి ట్రాన్స్ఫర్ స్టేషన్ కు చేరవేయడం అది డంపింగ్ యార్డ్ కు చేరవేయడం ఈ విధానంలోనే జరుగుటకు మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు బల్క్ వేస్ట్ జనరేటర్స్ కు తెలియజేయవలసిన విషయాలు 1) 100 కేజీల కంటే ఎక్కువ చెత్తాచెదారాన్ని జనరేట్ చేసే వ్యాపార స్థలాలు ఇతరత్రా ఎవరైనా కూడా ఈ కోవలోకి వస్తారు మరియు 20 వేల ఎస్ఎఫ్టి విస్తీర్ణం కలిగిన వ్యాపార స్థలాలు, నీటిని 40000 గ్యాలన్ల కంటే ఎక్కువ వాడే వ్యాపార స్థలాలు, ఉదాహరణగా ఫంక్షన్ హాల్స్ గోడౌన్స్ షోరూమ్స్ ఈ విభాగంలోకి వస్తాయి వీరు తప్పనిసరిగా బల్క్ జనరేటింగ్ వేస్ట్ లో భాగంగా మున్సిపల్ నిర్ణయించిన ఏజెన్సీ వారికి డబ్బు చెల్లించి ఈ వ్యర్థాలను అప్పగించాలి. ఇవి గుర్తించడానికి పారిశుద్ధ్య సిబ్బంది వెంటనే సర్వే చేపట్టి లిస్టు తయారు చేయాలి. రామ్ కి సంస్థ వారు నగరంలో జీవీపీల వద్ద జమాయే చెత్తాచెదానాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలి. ఈ కార్యక్రమంలో డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ రామ్ కి సర్కిల్ ఇంచార్జ్ నవీన్ రెడ్డి మరియు సూపర్వైజర్లు, పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర మీడియా కో-కన్వీనర్‌గా దీపిక ముదిరాజ్ నియామకం



BHARATIYA JANATA PARTY- TELANGANA

Dr.ShyamprasadMukherjiBhavan, Kattelamandi, HYD-500 001
040-24653535 fax: 040-24653929, email: bjptsonline@gmail.com

15.05.2026

**Press Release**

**OBC Morcha State Committee**

As instructed by Sri N. Ramchander Rao, Ex.MLC, BJP State President, the OBC Morcha State Office Bearers and State Executive Members are hereby announced.

| # | Designation | Name | District |
|---|---|---|---|
| 1 | Vice President | Sanjay Ghanathe | Golconda |
| 2 | Vice President | Kandagatla Satyanarayana | Hanmakonda |
| 3 | Vice President | Moyyi Sujatha | Medchal Urban |
| 4 | Vice President | Kandula Sandhya Rani | Peddapalli |
| 5 | Vice President | K. Raghuramaiah | Narayanpet |
| 6 | Vice President | Macha Narayana | Jagityal |
| 7 | General Secretary | Gajula Mukesh | Mancherial |
| 8 | General Secretary | Prabhakar Yadav | Ranga Reddy Urban |
| 9 | Secretary | Pyarasani Venkatesh | Golconda |
| 10 | Secretary | Jakkali Raju | Nalgonda |
| 11 | Secretary | Kunda Venkatesh | Rangareddy Rural |
| 12 | Secretary | Adicherla Raju | Karimnagar |
| 13 | Secretary | Suman Goud | Ranga Reddy Urban |
| 14 | Treasurer | Akaram Ramesh | Mahankali Secunderabad |
| 15 | Media Convenor | Bhanuprakash | Golconda Goshamahal |
| 16 | Media Co-Convenor | Vindakota Deepika | Mahankali Secunderabad |
| 17 | Social Media Convenor | Parkibanda Sandeep | Medchal Urban |
| 18 | Social Media Co- Convenor | Srisai Elanduta | Jagityal |
| 19 | IT Convenor | Kandakuri Karuna Sree | Medchal Urban |
| 20 | IT Team Co- Convenor | Lakshmidevi | Ranga Reddy Urban |
| 21 | Office Secretary | Pitambar Raman Singh | Bhagyanagar Malakpet |
| 22 | Office Jt. Secretary | Prabhu Pujari | Golconda Goshamahal |
| 23 | Tour & Monitoring Convenor | Nani Saikiran | Bhagyanagar Malakpet |
| 24 | Tour & Monitoring Co-Convenor | Sujatha | Medchal Rural |



తెలంగాణ షాన్, మే 16.


?హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో కీలక నియామకం జరిగింది. పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను మీడియా ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడానికి నిరంతరం శ్రమిస్తున్న చురుకైన నాయకురాలు దీపిక ముదిరాజ్‌ను బిజెపి రాష్ట్ర మీడియా కో-కన్వీనర్‌గా నియమించారు. పార్టీ అగ్రనాయకత్వం తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు గాను ఆమె మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు, బిజెపి జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే. లక్ష్మణ్ మరియు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గండమల్ల ఆనంద్ గౌడ్ మరియు మహంకాళి జిల్లా అధ్యక్షులు భరత్ గౌడ్‌లకు తన హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా దీపిక ముదిరాజ్ మాట్లాడుతూ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో పార్టీ చేపట్టే పోరాటాలను మీడియా ద్వారా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కాగా దీపిక ముదిరాజ్ నియామకం పట్ల బిజెపి శ్రేణులు, మహంకాళి జిల్లా నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# జవహర్‌నగర్ ఆటో డ్రైవర్లకు 'డబుల్ బెడ్‌రూమ్' ఇళ్లు కేటాయించాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతి









తెలంగాణ షాన్, మే 16:

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్‌నగర్ కార్పొరేషన్ 'ఐక్యమత్యం ఆటో యూనియన్' డ్రైవర్లకు డబుల్ బెడ్‌రూమ్ (2BHK) ఇళ్లను కేటాయించాలని కోరుతూ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఐక్యమత్యం ఆటో యూనియన్ అధ్యక్షుడు కట్ట కృపావరం, జనరల్ సెక్రెటరీ కురకల నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఉపాధి కోసం గత 28 ఏళ్లుగా జవహర్‌నగర్ డివిజన్‌లోనే నివాసముంటున్న ఆటో డ్రైవర్ల కుటుంబాల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని డిసిసి ప్రెసిడెంట్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అత్యంత పేదరికం అనుభవిస్తున్న ఈ కుటుంబాలన్నీ కేవలం ఆటో నడపడం ద్వారా వచ్చే రోజువారీ సంపాదనపైనే ఆధారపడి బతుకుతున్నాయని, ప్రస్తుత కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో రోజువారీ వచ్చే అరకొర ఆదాయంతో ఇళ్ల అద్దెలు కూడా కట్టలేని స్థితిలో ఆటో డ్రైవర్లు కొట్టుమిట్టాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్‌నగర్ పరిధిలోని అత్యంత పేద ఆటో డ్రైవర్ల కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని, సొంతిళ్లు లేక అద్దెలు కట్టలేక ఇబ్బంది పడుతున్న 'ఐక్యమత్యం ఆటో యూనియన్' డ్రైవర్లందరికీ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించి ఆదుకోవాలని తోటకూర వజ్రేష్ యాదవ్ కోరారు. అనేక ఏళ్లుగా స్థానికంగా ఉంటూ రవాణా సేవలు అందిస్తున్న ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, మంత్రి సానుకూలంగా స్పందించి తగిన న్యాయం చేయాలని యూనియన్ సభ్యులు ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాప్రా జోన్ సెంట్రింగ్ యూనియన్ కాంట్రాక్టర్ల సభ





కాప్రా మే 16

కాప్రా జోన్ పద్మశాలి టౌన్ షిప్ లో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శనివారం అమావాస్య నుండి చేపట్టిన సమ్మెలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సెంట్రింగ్ వర్కర్లకు అనేక సమస్యలు ఉన్నాయని, వారికి రావాల్సిన న్యాయబద్ధమైన హక్కులు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విధి నిర్వహణలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని, అలాగే 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి కార్మికుడికి పెన్షన్ ప్రకటించాలని ప్రభుత్వానికి తన వంతుగా నివేదిక సమర్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు మహేష్ గౌడ్ ,సెంట్రింగ్ నాయకులు కనకరాజ్ గౌడ్, మంచాల మల్లేష్, బాల్దె శ్రీశైలం, కుందనపల్లి మల్లేష్, కళ్లెం రాము నర్సింహారెడ్డి, నర్సింగరావు జహంగీర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే

కాప్రా మే 16



చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఆర్ కాలనీలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పర్యటించారు. కాలనీలో నెలకొన్న పలు స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, వాటిని శ్రద్ధగా విన్న ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి అంశాలపై ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు.స్థానిక ప్రజలు ఎమ్మెల్యేకు తమ సమస్యలను వివరించగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కె. శంకరయ్య , ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ జి. శ్రీధర్ రెడ్డి , ఆర్గనైజింగ్ సెక్రటరీ వి. వేణుగోపాల్ , జాయింట్ సెక్రటరీ ఎన్. రాజు , ఖజాంచి ఎస్. రవి కుమార్ , సలహాదారు కె. శంకర్ రావు కాలనీ సభ్యులు కృష్ణ కుమారి , యు. సత్యమ్మ , ఎస్. ఉదయ్ కుమార్ , టి. ఆనంద్ , కె. అంజని కుమార స్వామి , డి. కృష్ణ , కె. కిషన్ , జి. ప్రసాద్ , పి. సందీప్ , బి. సందీప్ , వై. రాజు దీ=ూ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





కాప్రా మే 16

కుషాయిగూడ మారుతి మిత్ర మండలి ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహించే అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని శనివారం కుషాయిగూడ పోచమ్మ దేవాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, అమర కృష్ణ అతిథిగా హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం మారుతి మిత్రమండలి అధ్యక్ష కార్యదర్శులు గుమంచి అశోక్ చారి, వరగంటి హనుమంతు, కోశాధికారి మచ్చ బాబు గౌడ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకట్రెడ్డి, వేణుగోపాల్ చారి, సతీష్, కాసుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

## -ప్రతి సంవత్సరం జాతీయ డెంగ్యూ నివారణ డే మే 16

**కాప్రా,మే : 16**

జాతీయ డెంగ్యూ డే ను పురస్కరించుకొని కాప్రా సర్కిల్ పరిధిలోని బిజె ఆర్,జెమ్మిగడ్డ కాలనీలలో చేపట్టిన అవగాహన కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి.రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే 16న భారతదేశంలో జాతీయ డెంగ్యూ దినోత్సవాన్ని జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.రమేష్ మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ నివారణకు ... పాటిస్తారు. డెంగ్యూ జ్వరం పై ప్రజల్లో అవగాహన పెంపొందించడం,నివారణ చర్యలు తీసుకోవడం మరియు దోమల వ్యాప్తిని అరికట్టడం దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.ఈ సందర్భంగా బిజెఆర్, జమ్మిగడ్డ కాలనీలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు, మలేరియా సిబ్బంది తదితరులు




# వృద్ధ దంపతులే లక్ష్యంగా నేపాల్ ముఠా దారుణం: జవహర్‌నగర్ దోపిడీ కేసును ఐదు రోజుల్లోనే ఛేదించిన పోలీసులు!











**మల్కాజ్‌గిరి తెలంగాణ షాన్, మే 16:** మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో తీవ్ర సంచలనం సృష్టించిన నేపాల్ ముఠా దారి దోపిడీ కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. కౌకూర్‌లోని మోహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో ఒంటరిగా ఉంటున్న వృద్ధ దంపతులను బంధించి, మత్తుమందు ఇచ్చి దోచుకున్న అంతర్రాష్ట్ర ముఠాకు చెందిన నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మల్కాజ్‌గిరి పోలీసులు శనివారం ఒక ప్రకటనలో అధికారికంగా వెల్లడించారు.

కౌకూర్‌లో నివసించే అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీ మోహన్ నర్సిపురం (68) ఇంట్లో ఈ ఘాతుకం జరిగింది. ఆ ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే ఒంటరిగా ఉంటున్నారనే విషయాన్ని గమనించిన రాజేష్, మీనా అనే నేపాల్ కార్మికులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనానికి వ్యూహం రచించారు. ఇందుకోసం వారు సబీనా, చాంగ్, సామ్రాట్, బిస్వాల్, కమల్, జంకర్ అనే మరికొంతమంది నేపాల్ వ్యక్తులతో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. పథకం ప్రకారం మీనా అనే నిందితురాలు సబీనాను బాధితుడి ఇంట్లో పనిమనిషిగా చేర్పించింది. రాజేష్‌ను ఆమె భర్తగా పరిచయం చేసింది. గత నెల ఏప్రిల్ 25 నుంచి సరైన సమయం కోసం వేచి చూసిన ఈ ముఠా.. మే 11న సర్వెంట్ క్వార్టర్స్‌లో మీనా పుట్టినరోజు వేడుక పేరిట ఒక నాటకానికి తెరలేపింది. ఆ రాత్రి రాజేష్, సబీనా, మీనా, చాంగ్, సామ్రాట్ అనే ఐదుగురు నిందితులు ఇంట్లోకి ప్రవేశించగా, మిగిలిన నిందితులు బయట కాపలాగా ఉన్నారు.

మే 11 రాత్రి సుమారు 8:30 గంటల సమయంలో ఇంట్లోకి చొరబడిన నిందితులు వృద్ధ దంపతులను బంధించారు. వారికి బలవంతంగా ఒక అపరిచిత మత్తు/విష పదార్థాన్ని తినిపించి స్పృహ తప్పేలా చేశారు. అనంతరం ప్లాస్టిక్ టేపులు, గుడ్డలతో వారి కాళ్లు, చేతులు కట్టేసి, గడ్డపారలతో (జతీశీషఝతీం) బెదిరిస్తూ అల్మారాలను పగలగొట్టారు. ఇంట్లో ఉన్న సుమారు 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, 3,000 యూఎస్ డాలర్ల నగదుతో పాటు ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లారు. ఘటన అనంతరం నిందితులు ఆటో, స్కూటర్‌పై పారిపోయారు. యాప్రాల్ సమీపంలో స్కూటర్‌ను వదిలివేసి, అక్కడి నుంచి రెండు టాక్సీలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని దేశం దాటిపోయేందుకు ప్రయత్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ (BNS) చట్టంలోని సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

గతంలోనూ మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఒక రాత్రి వేళ ఇళ్ల దొంగతనం కేసులో మీనా, రాజేష్‌లకు ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఘటనా స్థలంలో జరిపిన వేలిముద్రల పరీక్షలో మీనా వేలిముద్రలు సరిపోలాయి. నిందితులను పట్టుకునేందుకు లా అండ్ ఆర్డర్, సీసీఎస్, ఎస్ఓటీ విభాగాలతో కలిపి మొత్తం 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బెంగళూరు, లక్నో, నేపాల్ సరిహద్దు ప్రాంతాలకు పంపించారు. దాదాపు 250కి పైగా సీసీటీవీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక పరిజ్ఞానం, క్షేత్రస్థాయి సమాచారంతో ఐదు రోజుల పాటు నిరంతరాయంగా శ్రమించి నిందితుల జాడ కనిపెట్టారు. శనివారం (16-05-2026) ఉదయం 10:45 గంటల ప్రాంతంలో సికింద్రాబాద్‌లోని రేతిఫైల్ బస్ స్టేషన్ వద్ద నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అరెస్ట్ అయిన వారిలో సునీత అలియాస్ సబీనా (28), బిస్వాల్ అలియాస్ విస్వాల్ (30), కమల్ బహదూర్ చలానే (34), జంకర్ బహదూర్ చలానే అలియాస్ శంకర్ (38) ఉన్నారు. వీరంతా నేపాల్ దేశానికి చెందిన వారని పోలీసులు తెలిపారు. నిందితులు తమ నేరాన్ని అంగీకరించారని, వారి వద్ద నుంచి దొంగిలించబడిన బంగారం, వెండి ఆభరణాలు, నగదును రికవరీ చేసినట్లు వివరించారు. ఈ కేసులో పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశామని పోలీసులు తెలిపారు. కేవలం ఐదు రోజుల్లోనే ఈ భారీ దోపిడీ కేసును అత్యంత చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని మల్కాజ్‌గిరి కమిషనర్ ఆఫ్ పోలీస్ (CP) ప్రత్యేకంగా అభినందించి, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు అందజేస్తామని ప్రకటించారు.

# మే చివరి నాటికే నైరుతి రుతుపవనాల ఎంట్రీ

**హైదరాబాద్, మే 16 :** తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు సాధారణం కంటే ఐదు రోజులు ముందుగానే.. అంటే మే 26 నాటికే కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని ప్రకటించింది. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇది మే 22 నుంచి 30 మధ్య మారవచ్చునని పేర్కొంది. ఈ లెక్కన తెలంగాణను జూన్ 1 లేదా 2వ తేదీల్లో రుతుపవనాలు పలకరించనున్నాయి. అయితే ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షపాతం సాధారణం కంటే కొంచెం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.మాడు పగిలే ఎండలు, ఉక్కపోతతో అల్లాడిపోతున్న తెలంగాణ ప్రజలకు భారత వాతావరణ విభాగం ఎట్టకేలకు చల్లని కబురు చెప్పింది. దేశ వ్యవసాయ రంగానికి వెన్నెముక లాంటి నైరుతి రుతుపవనాలు ఈ ఏడాది షెడ్యూల్ కంటే ముందే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణంగా జూన్ 1వ తేదీ నాటికి కేరళ తీరాన్ని తాకే రుతుపవనాలు.. ఈసారి ఐదు రోజులు ముందుగానే అంటే మే 26 నాటికే కేరళను తాకే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. వాతావరణంలో వస్తున్న మార్పుల ఆధారంగా మే 22 నుంచి మే 30 మధ్య కాలంలో ఎప్పుడైనా ఇవి కేరళ తీరాన్ని తాకవచ్చని స్పష్టం చేసింది. తెలంగాణకు సైతం రుతుపవనాల రాక ముందస్తుగానే ఉండబోతోంది. సాధారణంగా కేరళ తీరాన్ని తాకిన ఐదు రోజుల తర్వాత రుతుపవనాలు రాయలసీమ మీదుగా దక్షిణ తెలంగాణ జిల్లాల్లోకి ప్రవేశిస్తాయి. గతేడాది వాతావరణ పరిస్థితులను పరిశీలిస్తే.. మే 24న కేరళను తాకిన రుతుపవనాలు మే 31 నాటికి తెలంగాణను పలకరించాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం.. ఈ ఏడాది జూన్ 1 లేదా రెండో తేదీ నాటికే తెలంగాణవ్యాప్తంగా రుతుపవనాలు విస్తరించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ముందస్తు రుతుపవనాల రాకతో తీవ్రమైన ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు, సాగు పనులకు సిద్ధమవుతున్న రైతులకు పెద్ద ఊరట లభించినట్లయింది.అయితే, వర్షపాతం విషయంలో వాతావరణ శాఖ ఒక కీలక హెచ్చరికను కూడా జారీ చేసింది. ఈ ఏడాది రుతుపవనాల కాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కంటే కొంచెం తక్కువగా వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ఐఎండీ అభిప్రాయపడింది.



# మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ‘మీ సురక్ష’ బృహత్తర కార్యక్రమం ప్రారంభం

- నేటి నుంచే 28 పోలీస్ స్టేషన్ల పరిధిలో ముమ్మర తనిఖీలు
- ఇళ్లలో పనిచేసే సిబ్బంది, వాచ్‌మెన్లు, డ్రైవర్ల వివరాల నమోదు తప్పనిసరి
- డిజిటల్ పద్ధతిలో ‘హాక్ఐ ఆల్ట్రా’ (Hawkeye ULTRA) యాప్ ద్వారా డేటా సేకరణ
- శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా కమిషనరేట్ వినూత్న అడుగు









**హైదరాబాద్ (మల్కాజ్‌గిరి): తెలంగాణ షాన్, మే 16:** నగరంలో వేగంగా విస్తరిస్తున్న నివాస ప్రాంతాలు, మారుతున్న నేరాల సరళిని అరికట్టేందుకు మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ ఒక వినూత్న ప్రజా రక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలలో భద్రతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో లి‘మీ సురక్ష’ (MEE SURAKSHA) పేరిట ఇళ్లలో పనిచేసే సహాయకులు, డ్రైవర్లు, వాచ్‌మెన్లు, ఇతర సిబ్బంది సమగ్ర వివరాల సేకరణ, ధృవీకరణ (ఎన్యూమరేషన్ & వెరిఫికేషన్) డ్రైవ్‌ను శనివారం (మే 16) అధికారికంగా ప్రారంభించారు.

కమిషనరేట్ పరిధిలోని మొత్తం 28 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లలో ఒకేసారి ఈ బృహత్తర కార్యక్రమానికి అంకురార్పణ జరిగింది.

**550 ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు**

ఈ కమ్యూనిటీ పోలీసింగ్ చొరవలో భాగంగా కమిషనరేట్ వ్యాప్తంగా ఉన్న మొత్తం పోలీస్ బలగాలు రంగంలోకి దిగాయి. దాదాపు 550 ప్రాంతాల్లోని నివాస కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలు, అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, మధ్య, అల్ప ఆదాయ వర్గాల గృహ సముదాయాలలో ఏకకాలంలో ఈ వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు (RWAs), అపార్ట్‌మెంట్ అసోసియేషన్లు, స్థానిక వాలంటీర్ల క్రియాశీలక భాగస్వామ్యంతో పోలీస్ స్టేషన్ సిబ్బంది సెక్టార్ల వారీగా ఈ తనిఖీలు చేపడుతున్నారు.

**ఎవరెవరి వివరాలు సేకరిస్తారంటే..?**

నివాస గృహాలలో మరియు అపార్ట్‌మెంట్లలో వివిధ సేవలందిస్తున్న కింది సిబ్బంది వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేస్తారు:

- ఇంటి సహాయకులు (Domestic Helpers / Maids)
- వంటమనుషులు (Cooks / Servants)
- వ్యక్తిగత, వాహన డ్రైవర్లు (Drivers)
- వాచ్‌మెన్లు, సెక్యూరిటీ గార్డులు (Watchmen / Security Guards)
- తోటమాలి (Gardeners)
- కేర్‌టేకర్లు (Caretakers)

**పూర్తి డిజిటల్ విధానంలో నమోదు**

సేకరించిన సమాచారాన్ని పకడ్బందీగా భద్రపరిచేందుకు పూర్తి డిజిటల్ సాంకేతికతను వాడుతున్నారు. ‘హాక్ఐ ఆల్ట్రా’ (Hawkeye ULTRA) యాప్‌లిలి ద్వారా మరియు గూగుల్ ఆధారిత ఆన్‌లైన్ సెల్ఫ్-రిజిస్ట్రేషన్ ఫారాల ద్వారా ఈ డేటాను డిజిటలైజ్ చేయనున్నారు. ప్రజలు గూగుల్ ప్లే స్టోర్ నుండి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని లేదా నేరుగా ఆన్‌లైన్ లింక్ (https://forms.gle/stsHXNERcQY5WZ8k6) ద్వారా కూడా వివరాలు సమర్పించవచ్చని పోలీసులు తెలిపారు.‘మీ సురక్ష’ ప్రధాన లక్ష్యాలు:రక్షణ వలయం నగరంలో ఒంటరిగా ఉండే వృద్ధులు, మహిళలు, పిల్లల భద్రతను మెరుగుపరచడం.నేరాల నియంత్రణ ఆస్తి నష్టం కలిగించే నేరాలు, వ్యవస్థీకృత నేరాలను ముందుగానే అరికట్టడం. ఏదైనా అవాంఛనీయ ఘటన జరిగినప్పుడు నిందితులను త్వరగా పట్టుకునేందుకు, నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఖచ్చితమైన డేటాబేస్ రూపొందించడం. పోలీస్-ప్రజా బంధం అవగాహన సదస్సులు, కమ్యూనిటీ మీటింగ్‌ల ద్వారా పోలీసులకు, ప్రజలకు మధ్య సమన్వయాన్ని పెంచడం.

**కమిషనర్ విజ్ఞప్తి**

ఈ భద్రతా డ్రైవ్‌ను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. నివాస కాలనీలు, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ల ప్రతినిధులు తమ పరిధిలోని సిబ్బంది వివరాలను నమోదు చేయించి, తమ కాలనీలను సురక్షితంగా మార్చుకోవడంలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

# విద్యుత్ వినియోగదారులకు గమనిక: రేపు బాలాజీనగర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**జవహర్‌నగర్/కప్రా: తెలంగాణ షాన్, మే 16:** బాలాజీనగర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఆదివారం (17వ తేదీన ఉదయం గంటపాటు విద్యుత్ సరఫరాను పూర్తిగా నిలిపివేయనున్నట్లు బాలాజీనగర్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (రూజు) హెచ్. సాంబశివరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ బాలాజీనగర్ సబ్‌స్టేషన్‌లో 33 కేవీ యాప్రాల్ ఫీడర్ కేబుల్ చెడిపోవడంతో, లైన్స్ వింగ్ సిబ్బంది అత్యవసర మరమ్మతులు (రెక్టిఫికేషన్) చేపట్టనున్నారు. ఈ కారణంగా 33 కేవీ డిఫెన్స్ కాలనీ, 33 కేవీ యాప్రాల్, 33 కేవీ సాకేత్ ఫీడర్లను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

దీని ప్రభావంతో బాలాజీనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీనర్సింహ ఫీడర్, ఆనంద్‌నగర్ ఫీడర్, సాయిబాబా ఫీడర్, మహంకాళి ఫీడర్, డెంటల్ కాలేజీ ఫీడర్, శివాజీనగర్ ఫీడర్, సంతోష్‌నగర్ ఫీడర్ల కింద ఉన్న ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది.

**అంతరాయం కలిగే సమయం:**

ఆదివారం ఉదయం 07:00 గంటల నుండి 08:00 గంటల వరకు (1 గంట పాటు)

**ప్రభావితమయ్యే ప్రాంతాలు:**

చెన్నాపూర్, లక్ష్మీనర్సింహ కాలనీ, శివానగర్, ఆదర్శ్‌నగర్, వికలాంగుల కాలనీ, సింగిల్ బెడ్‌రూమ్, డబుల్ బెడ్‌రూమ్స్ ప్రాంతాలు, రేణుకానగర్, ముత్తుస్వామి కాలనీ, బీరప్పగడ్డ, భగత్‌సింగ్ కాలనీ, గబ్బిలాలపేట్, శాంతినగర్, రాజీవ్‌నగర్, మోహన్ కాలనీ, నవరస కాలనీ, సీపీఐ కాలనీ, జ్యోతి కాలనీ, లెవిస్ ఎన్‌క్లేవ్, వీకే ఎన్‌క్లేవ్, ఎక్స్-సర్వీస్‌మెన్ కాలనీ, అయ్యప్ప కాలనీ, సిటిజన్ కాలనీ, ఆనంద్‌నగర్, సాయిబాబా గుడి కామన్ రోడ్, వెంకటేశ్వర కాలనీ, బాలాజీనగర్ మెయిన్ రోడ్, మార్వాడీ గల్లీ, మహంకాళి టెంపుల్ రోడ్, సుక్కమ్మకుంట, సంతోష్‌నగర్, సుభద్రమ్మ కాలనీ, భద్రయ్య కాలనీ, విఘ్నేశ్వర కాలనీ, బజరంగ్‌నగర్ మరియు పరిసర ప్రాంతాలు. విద్యుత్ లైన్ల అత్యవసర మరమ్మతు పనుల దృష్ట్యా వినియోగదారులు సిబ్బందికి సహకరించాల్సిందిగా విద్యుత్ శాఖ అధికారులు కోరారు.



Edited, Published and Owned by **Ramancharla Srikanth** & Printed by **V. Raj Kumar** at **RK PRINTERS**, # 1-7-210/2, Kamala Nagar, Opp ECIL Bus Stop, ECIL, Hyderabad, Telangana - 500062 & Published from Sri Lakshmi Narsimha Colony, Flat No.106. Balaji Nagar, Kapra, Medchal Dist., Telangana - 500087. **RNI No.: TELTEL/2023/90269**. Editor: **RAMANCHARLA SRIKANTH**, Mob: **9963708331**, Email: telanganashaan331@gmail.com